www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | ఆదివారం 28, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 217 | పేజీలు: 08 | వెల: 5/



కొత్త జీవో పేరుతో జర్నలిస్టుల అక్రిడేషన్‌లను కోత పెట్టడాన్ని నిరసిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుత పద్ధతిలో వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన TUWJ TJF నేతలను అరెస్టు చేసిన పోలీసులు.

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు..

## సమరానికి సై అంటున్న పొలిటికల్ పార్టీలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలో మరో ఎన్నికలకు నగరా మోగనుంది. ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన సంగతి తెలిసిందే. అయితే త్వరలో అంటే ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందిన సంగతి తెలిసిందే. ఇదే దూకుడుతో పురపాలక ఎన్నికలను సైతం నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులకు పరీక్షల సీజన్ మొదలయ్యేలోపు అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఎన్నికలు పూర్తి చేసి ఫలితాలు ప్రకటించాలని ప్రభుత్వం ఆలోచన. పురపాలక ఎన్నికలకు జనవరి మూడో వారం నాటికి అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల కమిషన్‌కు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు రంగంలోకి దిగారు. ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు మ్మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.

### జీహెచ్ఎంసీతో పాటు పురపాలక ఎన్నికలు

రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఇప్పటికే నిర?యించడంతో అధికారులు ఏర్పాట్లకు సిద్ధం అవుతున్నారు.రాష్ట్రంలోని 125 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు గడువు ముగిసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తూ వస్తున్నాయి. జీహెచ్ఎంసీతో పాటు ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్ల గడువు వచ్చే ఫిబ్రవరితో ముగియనుంది. ఫిబ్రవరితో గడువు ముగియనున్న





జీహెచ్ఎంసీతో సహా మిగతా పట్టణ స్థానిక సంస్థలన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇందుకు విద్యార్థుల పరీక్షల సీజన్ మొదలయ్యేలోగా ఎన్నికల నగరా ముగించాలని చూస్తోంది.ఇదిలా ఉంటే హైదరాబాద్ అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాల్టీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అలాగే కొత్తగా కొన్ని నగర పంచాయతీలు మున్సిపాల్టీలుగా, కొన్ని మున్సిపాల్టీలను కార్పొరేషన్లుగా రాష్ట్ర ప్రభుత్వం మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీటికి కూడా ఫిబ్రవరిలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### జనవరి రెండోవారం నాటికి ఓటర్ల జాబితా రెడీ

ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్లు, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లోని 2 మున్సిపాలిటీల పాలక వర్గాలకు ఏప్రిల్ వరకు గడువు ఉంది. ఈ నేపథ్యంలో వాటిని మినహాయించి మిగిలినవాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపాలిటీల్లో ఓటరు జాబితా సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా సిద్ధంగా ఉండేందుకు జనవరి రెండో వారం నాటికి ఓటర్ల జాబితా తయారీకి ఎలక్షన్ కమిషన్ సన్నాహాలు సైతం చేస్తున్నట్లు తెలుస్తోంది.

### అధికార పార్టీ ఫోకస్

ఇకపోతే పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొందిన కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే విజయభేరి మోగించాలని భావిస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు మున్సిపాలిటీలపై ఫోకస్ పెట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో మెజార్టీ మున్సిపాలిటీలో పాలకవర్గాలను దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి మున్సిపాలిటీలకు ఏకంగా రూ.2800 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులకు సంబంధించి మున్సిపాలిటీలలో పనులు సైతం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో మున్సిపల్ చైర్మన్ తో పాటు వార్డు కౌన్సిలర్లను గెలిపించుకునే విధంగా ఇప్పటి నుంచే అధికార పార్టీ ఎమ్మెల్యేలతో పాటు నేతలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఇక మున్సిపాలిటీ ఎన్నికలు పార్టీ గుర్తులపై పోటీ జరుగనుండడంతో తమకు కలిసివస్తుందని ఎమ్మెల్యేలు భావిస్తున్నారు.

### పట్టుకోసం బీఆర్ఎస్ వ్యూహాలు

ఇంకోవైపు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చిన బీఆర్ఎస్ పురపాలక సంఘాల్లో కూడా ప్రాతినిధ్యం నిలుపుకోవాలని స్కెచ్ వేస్తోంది.మున్సిపాలిటీల్లో తమ పట్టు నిలుపుకునేందుకు బీఆర్ఎస్ నేతలు సైతం ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.మున్సిపల్ పోరులో పైచేయి సాధించేందుకు సిద్ధమవుతున్నారు. వీరితో పాటు బీజేపీ నేతలు కూడా దృష్టి పెట్టారు. మున్సిపల్ పోరులో సత్తా చాటేందుకు ప్రధాన పార్టీల నేతలు సిద్ధమవుతున్నారు. ప్రకటన వెలువడితే మున్సిపాలిటీల్లోనూ ఎన్నికల సందడి మొదలు కానుంది.



## తెలంగాణలోని రైతులకు గుడ్‌న్యూస్

# సంక్రాంతి కానుకగా రైతు భరోసా నిధులు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం సంక్రాంతి కానుక అందించాలని భావిస్తోంది.యాసంగి రైతు భరోసా నిధులను సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. గత వానాకాలం సీజన్‌లో 9 రోజుల్లోనే సుమారు రూ.9 వేల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఇదే తరహాలోనే పంపిణీ చేసేందుకు సిద్ధమవుతోంది. సంక్రాంతి కానుకగా పెట్టుబడి సాయం అందించేందుకు కసరత్తు చేస్తోంది. రైతుభరోసా పథకం కోసం ఇప్పటికే బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే. రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు రూ. 6 వేల చొప్పున ఏడాది మొత్తంలో ఎకరానికి రూ.12 వేలు అందజేయనుంది. సంక్రాంతి కానుకగా యాసంగి రైతు భరోసా నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే జనవరిలో రైతు భరోసా నిధులు జమ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు విడుదల అయిన వెంటనే ఆర్థిక శాఖచెల్లింపుల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జనవరి రెండో వారం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసి సంక్రాంతి పండుగ సమయంలో రైతుల

మిగతా 2లో..



## దుబాయ్‌లో జరిగే అంతర్జాతీయ ఇన్నోవేషన్ సమ్మిట్‌కు కేటీఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు అంతర్జాతీయ స్థాయిలో మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం అందింది. 2026 జనవరి 9 నుండి 11 వరకు దుబాయ్‌లో జరగనున్న '2వ అంతర్జాతీయ జునికార్న్ అండ్ గ్లోబల్ ఇన్నోవేషన్ సమ్మిట్'లో గౌరవ అతిథిగా పాల్గొనవలసిందిగా ఆయనను ఆహ్వానిం చారు. నూతన ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాల్లో కేటీఆర్ చేసిన కృషిని గుర్తిస్తూ ఈ ఆహ్వానం పంపారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫిన్‌టెక్, హెల్త్‌కేర్, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత వంటి రంగాలలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే లాభాపేక్ష లేని సంస్థ 'ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్' ఈ సదస్సును నిర్వహిస్తోంది. ఈ అంతర్జాతీయ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సుమారు 100 మందికి పైగా అంతర్జాతీయ కంపెనీల సీఈఓలు, వెంచర్ క్యాపిటలిస్టులు, పెట్టుబడిదారులు, యువ ఆవిష్కర్తలు పాల్గొననున్నారు.





## సింగరేణిని ప్రైవేటీకరణ చేసే కుట్ర

- డెస్క్ జర్నలిస్టులు ఏం పాపం చేశారు?
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): సింగరేణిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు.ఈ మేరకు ఇవాళ ఆయన సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి డైరెక్టర్ గౌతమ్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఆర్థిక స్థితిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ, ప్రైవేటీకరణకు దారితీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. సంస్థలో విద్యుత్ బకాయిలు భారీగా పేరుకుపోయాయని, ప్రభుత్వ సంస్థలైన డిస్కాంలు, జెన్కో నుంచి రూ.42 వేల కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉండగా, వాటిని చెల్లించకపోవడం వల్ల సంస్థ ఆర్థికంగా ఇబ్బందులు

మిగతా 2లో..

## పండుగలప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా?



- అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది?
- అనేక మంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా?
- కేసీఆర్ కుటుంబ సభ్యులు సైతం తమతోపాటు డ్రగ్స్ తీసుకున్నారని నిందితులు వాంగ్మూలమిచ్చారు
- నిందితుల వాంగ్మూలంతోపాటు ఆడియో, వీడియోలను రికార్డు చేసింది
- కుటుంబ సభ్యుల భవిష్యత్తు నాశనమవుతుందనే భయంతో కేసీఆర్ ప్రభుత్వం ఆ కేసును నీరుగార్చింది
- అకున్ సబర్వాల్‌ను అర్థాంతరంగా డ్రగ్స్ కేసు నుండి తప్పించారు
- అకున్ సేకరించిన ఆధారాలు, వీడియో, స్టేట్ మెంట్ రికార్డులన్నీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు
- ఆ ఆధారాలన్నీ ఏమయ్యాయో ఎందుకు విచారణ జరపడం లేదు?
- తక్షణమే సోమేశ్ కుమార్ ను అదుపులోకి తీసుకుని విచారణ జరపాలి
- అప్పుడే డ్రగ్స్ కేసుపై వాస్తవాలు వెలుగులోకి వస్తాయి
- అసలు ఈగల్ టీం లీగల్ గా బాధ్యతలు నిర్వర్తిస్తోందా?
- ఈగల్ టీంలో కొందరు డబ్బులకు అమ్ముడుపోయి డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారు
- డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే అకున్ సబర్వాల్ లాంటి అధికారికి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలను అప్పగించాలి
- "డ్రగ్స్" కేసుపై బాంబు పేల్చిన బండి సంజయ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "డ్రగ్స్" కేసుపై బాంబు పేల్చారు. "పండుగలు, నూతన సంవత్సరం వేడుకల సమయం లోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితం అవుతున్నారే తప్ప రాష్ట్ర పభుత్వం సీరియస్‌గా వ్యవహరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై

మిగతా 2లో..

## భరతజాతి ఆత్మగౌరవానికి

# ప్రతీక వందేమాతరం...

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): వందేమాతర గీతం 150 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా వివేక వర్ధిని కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. వందేమాతరం! వందేమాతర నినాదం.. ఈ రెండు పదాలు మాత్రమే కాదు.. దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించేందుకు మన పెద్దలు పడిన తపన, తాపత్రయానికి, ఇందుకోసం వారు చేసిన స్వార్థం లేని త్యాగానికి, మన భరతజాతి ఆత్మగౌరవానికి ప్రతీక. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు వందేమాతరం ఒక ప్రేరణాత్మకమైన రణనినాదమని కిషన్ రెడ్డి తెలిపారు.

ఆ తర్వాత దేశాన్ని నిరంతరం ముందుకు నడిపిస్తున్న స్ఫూర్తి మంత్రం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంకల్పించిన 'వికసిత భారత' నిర్మాణ దిశలోనూ.. వందేమాతరం కొత్త శక్తిని మనకు అందిస్తుంది.

సుమారు 150 సంవత్సరాల క్రితం మహాకవి బంకించంద్ర చటర్జీ గారు భారతమాత ఔన్నత్యాన్ని,ఆధ్యాత్మిక వైభవాన్ని, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబించేలా.. 'వందేమాతరం' పదాన్ని సృష్టించారు.

బ్రిటిష్ పాలకులు 'విభజించి పాలించు' విధానంతో దేశాన్ని చీల్చాలని చూసినప్పుడు, వందేమాతరం భారతీయులను ఏకం చేసింది.

కులం, మతం, ప్రాంతం అన్న భేదాల్ని మరిచిపోయి 'దేశమే ప్రథమం.. మిగిలినవన్నీ తర్వాతే' అన్న భావనను పెంచింది. ఈ గీతం స్వాతంత్ర్య పోరాటానికి ప్రాణం పోసింది. 1905 బెంగాల్ విభజన ఉద్యమం నుంచి, 1942 క్విట్ ఇండియా ఉద్యమం వరకు.. ప్రతి





పోరాటంలోనూ వందేమాతరం గర్జన మార్మోగింది. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చివరి శ్వాస విడిచే క్షణంలో కూడా ఉచ్చరించిన నినాదం వందేమాతరం.అది ఒక పాట కాదు.. అది ఒక త్యాగస్ఫూర్తి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో వందేమాతరం ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ.. 'ఈ ఒక్క పదంలో దేశభక్తి, ఐక్యత, త్యాగం అన్నీ దాగి ఉన్నాయి' అని చెప్పారు.

దురదృష్టవశాత్తు, కొన్ని సందర్భాల్లో ఈ పవిత్ర గీతాన్ని రాజకీయంగా వివాదాస్పదం చేసే ప్రయత్నాలు జరిగాయి. వందేమాతరం అనేది ఓ పార్టీ నినాదం కాదు. దేశ సమైక్యతను ప్రతిబింబించే స్ఫూర్తివంతమైన గేయం వందేమాతరం.

## క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం..

- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో అన్ని క్రీడలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం ఇస్తుందని తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. యువత పెడదోవ పట్టకుండా క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.పుణె వేదికగా జరగబోతున్న గ్లోబల్ సైక్లింగ్ ఈవెంట్ ట్రోఫీ టూర్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ టూర్‌కు సంబంధించిన ట్రోఫీ , జెర్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఇలాంటి గ్లోబల్ ఈవెంట్ ఇండి యాలో జరగడం గర్వకారణమన్నారు బజాజ్ పుణే గ్రాండ్ టూర్ భారత్ లో తొలి UCI క్లాస్ 2.2 అంతర్జాతీయ స్టేజ్ సైక్లింగ్ రేస్ రూపకల్పన చేసిన నిర్వాహకులను అభినందించారు. పూణే నుండి ప్రారంభం అయిన ఈ పోటీలో UCIలో నమోదు అయిన జాతీయ, అంతర్జాతీయ జట్లు పాల్గొంటున్నాయన్నారు.



# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి

- సమాచార శాఖ స్పెషల్ కమిషనర్, సీపీఆర్వోకు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుందరికీ అక్రిడిట షన్లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జర్నలిస్టుల మధ్య విభజన సరికాదని అభిప్రాయపడింది. రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు అనే వివక్ష చూపొద్దని సూచించింది. ప్రస్తుతం ఉన్న ఆక్రిడిటేషన్ కార్డులను తగ్గించకుండా యథావిధిగా కొనసాగించాలని కోరింది.

హైదరాబాద్‌లోని సమాచార భవన్‌లో శనివారం స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, సచివాలయంలో ముఖ్యమంత్రి సీపీఆర్వో డాక్టర్ గుర్రం మల్సూర్ను వేర్వేరుగా ఫెడరేషన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జీవో 252, తాజా పరిణామాలు, పరిష్కారాలపై చర్చించారు. పాత, కొత్త జీవోలకు సంబంధించి

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# అపరిచిత కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి: ఎస్.హెచ్.ఓ.

**మోత్కూరు, డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య):**



సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో 8712660600 నెంబర్ నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ లిఫ్ట్ చేయవద్దని మోత్కూరు ఎస్. హెచ్ ఓ సి వెంకటేశ్వర్లు మండల ప్రజలను సూచించారు. శనివారం నాడు ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెంబర్ ద్వారా ఫోన్ చేసి వివిధ ఆఫర్లు, బ్యాంక్ సమాచారం, ఓటీపీలు, లింకులు పంపిస్తూ ప్రజల ఫోన్లను హ్యాక్ చేసే అవకాశం ఉందన్నారు.. ఒక సారి కాల్ లిఫ్ట్ చేసిన, అనుమానాస్పద లింక్‌పై క్లిక్ చేసిన వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతాలపై సైబర్ నేరగాళ్లు దాడి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. .ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలు పెరుగుతున్నాయని తెలిపారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకుండా వెంటనే బ్లాక్ చేయాలని, ఏలాంటి వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని కోరారు. . పొరపాటున అనుమానాస్పద కాల్స్ సైబర్ మోసాల బారిన పడినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ సైబర్ క్రైమ్, హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, సైబర్ నేర గాళ్ల ఉచ్చులో పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వెంకటేశ్వర్లు కోరారు.

# దుబ్బచర్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా..

**దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి**

**మహేశ్వరం, డిసెంబర్ 27 వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి మాట్లాడుతూ దుబ్బచర్ల గ్రామాన్ని అన్ని



రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని గ్రామంలో ఉన్న సమస్యలు ఒకొకటిగా పరిష్కారం చేస్తూ గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్ద డానికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని సర్పంచ్ లిల్లిమేరి స్లీవారెడ్డి అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, వాటర్, స్ట్రీట్,లైట్లు, అండర్ డ్రైనేజ్ అనేక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. దుబ్బచర్ల గ్రామ ప్రజలు నాపై నమ్మకం విశ్వాసం తో ఓట్లు వేసి గెలిపించినందుకు ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేస్తానని దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ ఏరువ లిల్లిమేరి స్లీవారెడ్డి అన్నారు.

# పాలడుగు నాగార్జునను పరామర్శించిన నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి డిసెంబర్ 27(వార్త వేదిక సూర్య)**
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం పాలడుగు నాగార్జున సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మరియు కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ఈ మధ్యకాలంలో అనారోగ్య నికి



గురయ్యారు ప్రజా ఉద్యమ నాయకుడు త్వరగా కోలుకొని యధావిధిగా ఉద్యమాలలో పాలు పంచుకోవాలని నల్లగొండ ఆయన నివాసంలో ఈ సందర్భంగా పరామర్శిస్తున్న ప్రజానాట్యమండలి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి అన్నారు.

# పండుగలప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా?

మొదటి పేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తుల పేర్లు, సినీ ప్రముఖులు ఉన్నారంటూ బండి సంజయ్ బాంబు పేల్చారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులకు డ్రగ్స్ విక్రయదారులతో సంబంధాలున్నాయని తేలిందన్నారు. ఆ కుటుంబ సభ్యులు సైతం తమతో కలిసి డ్రగ్స్ తీసుకున్నారని డ్రగ్స్ కేసులో పట్టుబడి నిందితులు ఆనాడు అకున్ టీం ఎదుట వాంగ్మూలమిచ్చారని పేర్కొన్నారు.

ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకొస్తే తన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తు సమాధి అవుతుందని భయపడ్డ నాటి సీఎం కేసీఆర్ ఆకున్ సబర్వాల్ ను అర్ధాంతరంగా డ్రగ్స్ కేసు బాధ్యతల నుండి తప్పించారని తెలిపారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదికను, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారని మండిపడ్డారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీంకు అప్పగించలేదని, వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదని తెలిపారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న "ఈగల్" టీం వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్ ను విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈగల్ టీం విచారణ తీరుపైనా ఈ సందర్భంగా బండి సంజయ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈగల్ టీంకు నిజంగా లీగల్ గా అధికారాలున్నాయా? అని ప్రశ్నించారు. ఈగల్ టీంలో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు అధికారులు మాత్రం డబ్బులకు అమ్ముడుపోయి డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని తెలిపారు.

శుక్రవారం ఈగల్ టీం దాడిలో పెడ్లర్ల నుండి డ్రగ్స్ కొనుగోలు చేసిన ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విచ్చల విడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే... అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు. అట్లా కాకుండా డ్రగ్స్ కేసు విచారణ తేల్చకుండా తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసినంత మాత్రాన రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన సాధ్యం కానేకాదని స్పష్టం చేశారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్

**చౌటుప్పల్, డిసెంబర్ 27 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల నుంచి ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను బుధవారం లక్కారం క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని, ఈ పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండమిది వెంకటేష్,వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్ నలగొండ జిల్లా యువజన ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ , యువజన నాయకులు శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..



# కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలి

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ , డిసెంబర్ 27 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ కీలక సూచనలు చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మత్తు లో రోడ్ల పై వేగంగా, ఇష్టారాజ్యాంగా వాహనాలు నడుపుతూ, ప్రమాదాలకు కారకులు కాకూడదన్నారు. జిల్లా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అప్రమత్తమై పక్కా కార్యాచరణతో రంగంలోనికి దిగుతున్నారు. నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఏవరైన అతిక్రమించినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. ఎక్కడ కూడా పోలీస్ అనుమతి లేకుండా న్యూ ఇయర్ కార్యక్రమములు నిర్వహించరాదని అన్నారు. ఫామ్ హౌస్, క్లబ్స్ మరియు గేటెడ్ కమ్యూనిటీలో అనుమతిలేకుండా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదు. వాటిని కూడా పరిమితి మించకుండా సౌండ్ వాడరాదు. ప్రజలను భయాందోలనకు, ఇబ్బందులకు గురి అయ్యే విధంగా క్రాకర్స్ మరియు " ఆర్.కె స్ట్రా" సౌండ్ సిస్టమ్ లేదా అత్యధిక మొతాదులో గల సౌండ్ సిస్టమ్ (డి.జె ) ఏర్పాట్లు నిషేధించడం జరిగింది. ఎందుకంటే కొన్ని ప్రదేశాలలో వృద్ధులు లేదా అనారోగ్యంతో బాదపడుతున్నవారికి ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశం ఉందన్నారు.

**ట్రాఫిక్ నిబ్బంధనలు**

నల్లగొండ జిల్లా పరిధిలోని నల్లగొండ,మిర్యాలగూడ దేవరకొండ, డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ముఖ్యంగా నూతన



సంవత్సర వేడుకలను ఎక్కువ నిర్వహించే అవకాశం ఉంటుంది. ఈ వేడుకల సందర్భంగా ప్రతి వాహనాదారుడు తూ.చ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోనున్నారు. నల్లగొండ జిల్లా పరిధిలో ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనలు అమలు తీరును మరింత పటిష్టంగా అమలుపర్చాల్సి ఉంటుంది. ప్రధాన జంక్షన్లలో డ్రంకన్ డ్రైవ్ మరియు రోడ్లపై గస్తీ నిర్వహించడం జరుగుతుంది.

**స్పెషల్ పార్టీలు**

అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో సాయంత్రం 6 గంటల నుండి ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టనున్నాము. డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భంగా ఫోటో గ్రాఫి మరియు వీడియో గ్రాఫీలు తీసిన తర్వాత వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని, పోలీస్ వారి నిబంధనలు ఎవ్వరయిన అతిక్రమించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

**పోలీస్ వారి సూచనలు**

1) బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం
2) మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు. పట్టుబడితే మైనరు పై మరియు వాహనం. యాజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.
3) త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేయనున్నారు..
4) అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. కావున నెమ్మదిగా నడపాలి.
5) మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము.
6) గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తే తిరగడం, వాహానాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదు..

జిల్లా ప్రజలు పైన తెలియ జేయబడిన నిబంధనలు తప్పకుండా పాటిస్తూ సంబంధిత పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

# ధన బలం ముందు ప్రజా బలంతో గెలిచిన డివైఎఫ్ఐ నాయకులకు సన్మానం

**నల్లగొండ, డిసెంబర్ 27 (వార్తా వేదిక సూర్య):**
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి వై ఎఫ్ ఐ ) నల్గొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక ఎర్రయ్య స్మారక హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ముఖ్యఅతిథి గా హాజరై ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ సతీమణి భాగ్య గోప సముద్రం తండా సర్పంచ్ గా గెలిచిన సరస్వతి రవి నాయక్ ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ.. నిరంతరం యువజన, ప్రజా సమస్యల మీద పనిచేస్తూ




ధన బలం ముందు ప్రజా బలంతో గెలిచిన డివైఎఫ్ఐ నాయకులను అభినందించారు. ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. యువకులను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదరించి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం రవి నాయక్, జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, డి వై ఎఫ్ ఐ మాజీ జిల్లా కార్యదర్శి కోట్ల అశోక్ రెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్స్ పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, నాయకులు ఖమ్మంపాటి అంజి,అదిల్, బాలరాజు, తరుణ్, లింగస్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆకవరం లోహిత్ కుమార్‌ను ఘనంగా సత్కరించిన అమెరికా తెలుగు అసోసియేషన్

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**
రవీంద్రభారతిలో అమెరికా తెలుగు సంఘం నిర్వహించిన ఆట వేడుకలో ఆకవరం లోహిత్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. వినోద ప్రపంచంలో ఒక విశిష్ట వ్యక్తిగా, నటుడిగా, వ్యాఖ్యాతగా, మిమిక్రీ కళాకారుడిగా, సామాజిక కార్యకర్తగా తన బహుముఖ ప్రతిభకు ఈ సత్కారం అందింది.

నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన కెరీర్‌లో, లోహిత్ కుమార్ వినోదాన్ని పంచుతూ, స్ఫూర్తిని కలిగించే తన ప్రత్యేక సామర్థ్యంతో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. చిన్న వయస్సులోనే ప్రారంభమైన ఆయన ప్రస్థానం, కఠోర శ్రమ, అంకితభావం మరియు శ్రేష్ఠత పట్ల అచంచలమైన నిబద్ధతతో కొనసాగింది. ఈ పరిచయం లోహిత్ కుమార్ జీవితంలోని వివిధ కోణాలను వివరిస్తుంది, ఆయన విజయాలు, చేసిన సేవలు మరియు వినోదం, సామాజిక సేవ రంగాలలో ఆయన చూపిన ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది.

ఆకవరం లోహిత్ కుమార్ స్టేజ్ ఆర్టిస్టు నుంచి బిగ్ స్క్రీన్ వరకు నాలుగు దశాబ్దాల ప్రస్థానం అభినందనీయం. ఈ ప్రయాణం లో లోహిత్ ఈనాడు, స్టార్ మా, జెమినీ, జీ టీవీ వంటి సంస్థల్లో అసోసియేట్ అవడం తో పాటు 20 షార్ట్ ఫిల్మ్స్, 30,000 ఎపిసోడ్లు తో 30 డైలీ సీరియల్స్, భారతదేశం & విదేశాల్లో మిమిక్రీ రంగంలో 6000 పైగా స్టేజ్ షోస్, 60 కి పైగా సినిమాలలో నటన, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా 3 సినిమాలు, ప్రొడ్యూసర్ గా 5 సినిమాలు, ఫాస్టెస్ట్ మిమిక్రీ పేరుతో 1994 లో లింకా బుక్ ఆఫ్ రికార్డ్ వంటివి ఉన్నాయి,



సమాజ సేవ పట్ల కూడా లోహిత్ కార్యక్రమాలు నిర్వహిస్తుండడం వికలాంగులు, చెవుడు వంటి ఇబ్బందులు ఉన్న వారికి ఆర్గనైజేషన్ ద్వారా చికిత్సలు నిర్వహించారు.

ఈ సందర్భంగా లోహిత్ మాట్లాడుతూ.. నా వ్యక్తిగత తత్వశాస్త్రం, జీవితం అనేది నా కోసం, ఇతరుల కోసం ఈ ప్రపంచాన్ని ఒక మెరుగైన ప్రదేశంగా మార్చడానికి లభించిన ఒక అవకాశం అని నమ్ముతున్నాను. సంపద సృష్టి అనేది కేవలం డబ్బును పోగుచేయడం మాత్రమే కాదు, ప్రజలను వారి వారి రంగాలలో రాణించేలా శక్తివంతం చేయడం కూడా.. నా జీవితకాల కృషి, ప్రయత్నం అని చెప్పుకొచ్చారు.

# సింగరేణిని ప్రైవేటీకరణ చేసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పడుతోందని విమర్శించారు. ప్రభుత్వమే సింగరేణికి బకా యిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అలా చేయకపోతే కార్మికుల జీతాలు, సంక్షేమంపై ప్రభావం పడుతుందని హరీశ్ రావు అన్నారు.

**సింగరేణి నిధులతో ఫుట్బాల్ మ్యాచ్లా..**

కార్మికులు జీతాల కోసం ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి నిధులతో ఫుట్బాల్ మ్యాచ్లు ఆడుతున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల హైదరాబాద్లో జరిగిన లియోనల్ మెస్సీ ఫుట్బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్కు రూ.100 కోట్ల సింగరేణి నిధులు ఉపయోగించారని ఆరోపించారు. కార్మికుల బోనస్ విషయంలోనూ తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.6,394 కోట్ల నికర లాభం సాధించినా, బోనస్ కోసం కేవలం రూ.2,360 కోట్లనే పరిగణించి 34 శాతం ఇవ్వడం ద్వారా కార్మికులను మోసం చేశారని విమర్శించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొత్తం లాభంపైనే బోనస్ ఇచ్చేవారని, ఇప్పుడు 50 శాతం కోత విధించారని ఆయన అన్నారు. ఇంకా, తెలంగాణలో పేదలకు సొంత ఇళ్లు కల్పించే ఇందిరమ్మ ఇళ్ల పథకం ఏమైందో తెలియడం లేదన్నారు.

# సంక్రాంతి కానుకగా రైతు భరోసా నిధులు

(మొదటి పేజీ తరువాయి)

ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసేలా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది.డిసెంబర్ 29 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మొదలవుతున్న నేపథ్యంలో సమావేశాలు ముగిసేలోపు రైతుభరోసా ఇచ్చే తేదీపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు.

**సాగు లెక్కల నమోదులో అధికార యంత్రాంగం**

రైతు భరోసా కొందరు అనర్హుల అకౌంట్లోకి కూడా వెళ్తోందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో వ్యవసాయశాఖ ఎప్పటికప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సాగు లెక్కలు నమోదు చేస్తోంది. వ్యవసాయ విస్తరణాధికారులు క్రాప్ బుకింగ్ పోర్టల్‌లో వివరాలు అప్‌లోడ్ చేస్తున్నారు. గత యాసంగి, వానాకాలం సాగు లెక్కలు, రైతుభరోసా చెల్లింపుల వివరాలను పరిశీలించడంతోపాటు... ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఎంత మంది రైతులకు, ఎన్ని ఎకరాలకు రైతుభరోసా చెల్లించాలి? ఇందుకు ఎన్ని కోట్లు అవసరం? అనేదానిపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

విషయాలను సుదీర్ఘంగా మాట్లాడారు. తాజా జీవోతో తలెత్తిన పరిణామాలు, జర్నలిస్టుల ఆందోళనకు సంబంధించి పలు అంశాలను స్పెషల్ కమిషనర్, సీపీఆర్వో దృష్టికి ఫెడరేషన్ నాయకులు తీసికెళ్లారు. ఈ సందర్భంగా స్పెషల్ కమిషనర్ ప్రియాంక స్పందిస్తూ అక్రిడిటేషన్ల విషయంలో వర్కింగ్ జర్నలిస్టులకు నష్టం జరగదని, డెస్క్ జర్నలిస్టులకు కూడా ప్రభుత్వం అందించే అన్నీ వసతులు వర్తిస్తాయని హామీ ఇచ్చారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి వర్కింగ్ జర్నలిస్టులకు నష్టం జరగకుండా చొరవ తీసుకుంటానని సీపీఆరోవో మల్సూరు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో టీడబ్ల్యూజేఎఫ్ కమిటీ కన్వీనర్ పి.రాంచందర్, ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ఉపాధ్యక్షుడు బి.రాజశేఖర్, గుడిగ రఘు, కార్యదర్శులు బి. జగదీష్, గంద్ర నవీన్, హెచ్యూజే అధ్యక్షుడు బి.అరుణ్ కుమార్, రాష్ట్ర నాయకులు కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






## కళ్యాణి లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్ డిసెంబర్ 27(వార్త వేదిక సూర్య):

శనివారం సికింద్రాబాద్ తహిశీల్దార్ కార్యాలయంలోని కళ్యాణి లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సనత్ నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ పలువురు నేతలతో కలిసి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొంతం దీపిక నరేష్, టి.మహేశ్వరి స్థానిక నేతలు అధికారులు పాల్గొన్నారు.

## నూతన వాటర్ లైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దానం నాగేందర్

సికింద్రాబాద్ డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య):

అభివృద్ధి విషయంలో వెనుకడుగువేయమని మాజీ మంత్రి ఖైరతాబాద్ శాసన సభ్యులు దానం నాగేందర్ అన్నారు. శనివారం సోమాజిగూడ డివిజన్ ఎంఎస్ మక్త లోని నూతనంగా నిర్మించిన వాటర్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ వనం



సంగీత శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## నార్సింగి సర్కిల్-45కు డిప్యూటీ కమిషనర్‌గా కృష్ణమోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకారం

మైలర్ దేవ్ పల్లి డిసెంబర్ 27 ( వార్త వేదిక సూర్య):

జిహెచ్ఎంసి వార్డుల డీ-లిమిటేషన్ ప్రక్రియలో భాగంగా తుది జాబితాలో




నార్సింగి, మణికొండ, నెక్నాంపూర్, గండిపేట, కోకాపేట డివిజన్లతో నూతనంగా ఏర్పాటైన నార్సింగి సర్కిల్-45కు డిప్యూటీ కమిషనర్‌గా కృష్ణమోహన్‌రెడ్డి నేడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మణికొండ పురపాలక భవనంలో అధికారికంగా చార్జ్ స్వీకరించారు. సర్కిల్ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజాసేవల వేగవంతమైన అమలు కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. అధికారులతో సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

## సులేమాన్‌నగర్‌లో మత్తు దందాకు చెక్..

### ముగ్గురు అదుపులో

మైలర్‌దేవ్‌పల్లి డిసెంబర్ 27 ( వార్త వేదిక సూర్య )

సులేమాన్ నగర్ ఖాజా హోటల్ వెనుక భాగంలో అత్తాపూర్ పోలీసులు గంజాయి పట్టుకున్నారు.



రిజ్వాన్, మాన్ సింగ్, మహమ్మద్ సల్మాన్ వద్ద నుంచి సుమారు 300 గ్రాముల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించిన పోలీసులు, అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, గంజాయి ఎక్కడి నుంచి తెచ్చారు, ఎవరికి సరఫరా చేయాలనుకున్నారు అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. నగరంలో మత్తు పదార్థాల నిర్మూలనకు కఠిన చర్యలు కొనసాగిస్తామని అత్తాపూర్ పోలీసులు స్పష్టం చేశారు.

# పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్‌పోలియో, ఎన్నికల డ్యూటీ బిల్లులు వెంటనే చెల్లించాలి

### డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల ధర్నా

మైలర్ దేవ్ పల్లి డిసెంబర్ 27 ( వార్త వేదిక సూర్య )

రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు సంబంధించిన లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, అసెంబ్లీ ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అధ్యక్షతన జరిగింది.

ధర్నాకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లు గత సంవత్సరం నిర్వహించిన లెప్రసీ సర్వేకు ఇప్పటివరకు పారితోషకం చెల్లించకుండా, మళ్లీ కొత్త సర్వేలు చేయాలని అధికారులు ఒత్తిడి చేయడం అన్యాయమని అన్నారు. చేసిన పనికి ముందుగా పారితోషకం చెల్లించాకే అదనపు పని చేయాలన్నది ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ అని స్పష్టం చేశారు. అలాగే, అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిర్వహించిన డ్యూటీలకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించకపోవడం, ఈ నెలలో మూడు దఫాలుగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విధులు నిర్వహించినా ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయం అని విమర్శించారు. గతంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన బిల్లులు కూడా పెండింగ్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు.

ఇదే సందర్భంగా ఆయన మరిన్ని డిమాండ్లు చేస్తూ –
ఏఎన్‌సి, టీబీ టార్గెట్లను రద్దు చేయాలి




సబ్ సెంటర్లలో ఓపీ డ్యూటీలను రద్దు చేయాలి
ప్రతి నెల ఆశా బిల్ పేపర్స్‌ను అధికారులే అందజేయాలి.సర్వేలకు అవసరమైన సామాగ్రిని ప్రభుత్వం ఇవ్వాలి.

పూనం క్లాత్ క్వాలిటీతో కూడిన యూనిఫార్మ్ వెంటనే అందజేయాలి ఆశాడే సందర్భంగా ఇచ్చే వ్యాక్సిన్లను సబ్ సెంటర్ వారీగా డోర్ డెలివరీ చేయాలి అనేక పిహెచ్‌సీల్లో సిస్టర్లు, మెడికల్ ఆఫీసర్లు ఆశా వర్కర్లను అనవసర కారణాలతో ఇబ్బందులకు గురిచేస్తూ దూషిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జే.పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు బి.సాయిబాబు, శ్రీనివాస్, శేఖర్, మోహన్, స్వప్న, లత, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రాధిక, లత, మంజుల, ఆండాలు, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగ్ జీఎస్ఎంసీ సర్కిల్ పేరును మణికొండ సర్కిల్‌గా మార్చాలి

### మణికొండకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

మైలర్ దేవ్ పల్లి డిసెంబర్ 27 ( వార్త వేదిక సూర్య )

గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీఎస్ఎంసీ) విలీన ప్రక్రియ గందరగోళంగా, అగమ్యగోచరంగా సాగుతోందని మణికొండ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 20 వార్డులతో ఉన్న మణికొండ మున్సిపాలిటిని విలీనానంతరం కేవలం రెండు డివిజన్లకే పరిమితం చేసి, మణికొండ, నిక్లాంపూర్ పేర్లతో కొనసాగించడం తీవ్ర అన్యాయమని వారు పేర్కొంటున్నారు.

అదేవిధంగా, 18 వార్డులతో ఉన్న నార్సింగ్ మున్సిపాలిటిని విలీనం అనంతరం మూడు డివిజన్లతో కొనసాగిస్తూ, మణికొండ%–%నిక్లాంపూర్ డివిజన్లను కలిపి "నార్సింగ్ సర్కిల్"గా ఏర్పాటు చేయడం అన్యాయమని విమర్శిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన గతంలో ఉన్న మణికొండ మున్సిపాలిటీకి కనీసం నాలుగు డివిజన్లకు అవకాశం ఉండగా, కేవలం రెండు డివిజన్లకే కుదించడం ద్వారా పుప్పాలగూడ పేరు పూర్తిగా కనుమరుగైందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం మణికొండకు చెందిన రెండు డివిజన్లు, నార్సింగ్‌కు చెందిన మూడు డివిజన్లు కలిపి నార్సింగ్ జీఎస్ఎంసీ సర్కిల్‌గా కొనసాగుతున్నాయి. నార్సింగ్ మున్సిపాలిటీ కంటే పెద్దదైన మణికొండ మున్సిపాలిటీకి నార్సింగ్ సర్కిల్ అనే పేరు పెట్టడం, గతంలో ఉన్న మణికొండ గుర్తింపును తగ్గించడమేనని వారు అన్నారు. మణికొండ పేరు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలు, హోటళ్లు, అమెరికన్ కాన్సులేట్‌కు



సమీపంగా ఉండటం వల్ల మణికొండ ఇప్పటికే గ్లోబల్ మ్యాప్‌లో నిలిచిందని పేర్కొన్నారు.

అలాంటి ప్రాంతాన్ని నార్సింగ్ సర్కిల్‌గా పిలవడం స్థానిక ప్రజలకు తీవ్ర అన్యాయమని స్పష్టం చేశారు. కావున ప్రస్తుతం ఉన్న నార్సింగ్ జీఎస్ఎంసీ సర్కిల్ పేరును మణికొండ జీఎస్ఎంసీ సర్కిల్గా మార్చి, మణికొండలో నూతనంగా నిర్మితమైన కార్యాలయ భవంతిలో సర్కిల్ ఆఫీసును ఏర్పాటు చేయాలని మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, మొహమ్మద్ ఆరిఫ్, భానుచందర్, షేక్ ఆరిఫ్, బొడ్డు శ్రీధర్, సుమనళిని, దేవీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కమిషనరేట్ 2025 వార్షిక నివేదిక విడుదల

### నేరాల రేటు 15 శాతం తగ్గింపు : సీపీ సజ్జనార్

మైలర్ దేవ్ పల్లి డిసెంబర్ 27 ( వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతేడాదితో పోలిస్తే కమిషనరేట్ పరిధిలో మొత్తం నేరాల రేటు 15 శాతం తగ్గినట్లు తెలిపారు.అయితే మహిళలపై జరిగే నేరాలు 6 శాతం పెరిగాయని, ఈ విషయంలో మరింత కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ స్పష్టం చేశారు. నేరస్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ఎవరూ చట్టానికి అతీతులు కాదని హెచ్చరించారు. గత ఏడాదితో పోలిస్తే ప్రజలకు మెరుగైన పోలీసు



సేవలు అందించామని పేర్కొన్న సజ్జనార్, సైబర్ క్రైమ్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ ఏడాది మొత్తం 566 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. సైబర్ క్రైమ్ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని అభినందించారు. మెరుగైన పోలీసింగ్ కోసం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని, అవసరమైన చోట డ్రోన్లను ఉపయోగిస్తామని తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌కు బలికావద్దని ప్రజలకు సూచించారు.

ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, హైదరాబాద్‌ను మరింత సురక్షిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.





# యువ మల్లయోధుల్లో ఉత్సాహం నింపుతున్న సర్దార్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు

మైలర్‌దేవ్‌పల్లి డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య )

అత్తాపూర్ రాంబాగ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న 7వ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ (మల్లయుద్ధం) పోటీలు మూడవ రోజు కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను అధికారికంగా ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ 7వ రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలు 2025 డిసెంబర్ 26న ప్రారంభమయ్యాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 350 మంది మల్లయోధులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు.

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల క్రీడాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. యువ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, భారతీయ సంప్రదాయ క్రీడ అయిన కుస్తీని భవిష్యత్ తరాలకు అందించడంలో ఈ పోటీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి, గొరిగే రాజు, మోంద్ర కొమురయ్య, పి. మల్లేష్ యాదవ్, నరేందర్ రెడ్డి, మహాలింగం గౌడ్, ఎస్.బీ. హరినాథ్, కే. సోల్కర్ రెడ్డి, లకన్, భాస్కర్ రెడ్డి, పి.ఎస్. మల్లారెడ్డి, బీ. శ్రీనివాస్ యాదవ్, యం. బాలు, శ్రీకాంత్, పవన్ భారతి, శివ, సాబాధ విజయ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, ఎస్. వెంకటేష్, పి. సందీప్ ముదిరాజ్, కే. దేవేందర్, కే. సత్యం, వంశీ యాదవ్, హరికిషన్, విజయ్ రావుత్, కాకులారం కృష్ణ, లింగం, రుకేష్ ఉమా, హల్లలే విజయ్, అల్లి శివ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# నిరుపయోగకరంగా మారిన పట్టణ పకృతి వనాలు..

**మోత్కూరు, డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణాన్ని పచ్చదనంతో నింపి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో మోత్కూరు మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన పట్టణ పకృతి వనాలు నేడు అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిరూపయోగకరంగా మారాయి. ఈ పకృతి వనాలకు భారీగా నిధులు వెచ్చించి ప్రతి వార్డులో ఏర్పాటు చేసిన ఈవనాలు ప్రస్తుతం బోర్డులకే పరిమితమై, అసలు లక్ష్యాన్ని పూర్తిగా చేయలేక పోయారు. పకృతి వనాల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా సిబ్బంది, ఉన్నప్పటికీ, ఆ సిబ్బంది తమ విధులను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రతిరోజు నీరు అందించాల్సిన చెట్లు ఎండిపోయి మాడోలుగా మారుతున్నా,సంబంధిత అధికారులు పట్టించుకోకపో వడం పలు విమర్శలకు దారి తీస్తోంది. 'నాటితే సరిపోతుంది, బతికితే అదృష్టం' అన్నధోరణితో అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన పచ్చదనాన్ని కాపాడాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉన్నాప్పటికీ, పర్యవేక్షణ పూర్తిగా లోపించిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వనాల పరిరక్షణ కాగితాలపై మాత్రమే జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. దాని ఫలితంగా ప్రజల ఆరోగ్యం, పట్టణ వాతావరణం మెరుగుపడాల్సిన ఉద్దేశం నెరవేర్చకుండా పోతున్నాయి. మరోవైపు, పకృతి వనాల నిర్వహణకు ఖర్చు చేసిన నిధులు ఎక్కడికి వెళు న్నాయన్నా సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.. నీటి వసతి, రక్షణ, శుభ్రత వంటి కనీస ఏర్పాట్లు లేకపోవడం వల్ల ప్రజల సొమ్ము వృథా అవుతున్నాయాటికి ఇదే నిదర్శనం లాగా కనిపిస్తుంది.. వనాలు ఎండిపోతున్నాయి. మరికొన్ని చెత్త కుప్పలకు నిలయంగా మారడంతో, అవి ఆహ్లాదం కాకుండా ప్రమాదకరంగా మారుతున్నాయని స్థానికులు అంటు న్నారు. ఇప్పటికైన మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి ఎందుకు బాధ్యత రహిత్యానికి కారణ మైన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నా రు. పకృతి వనాల పునరుద్ధుచుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని క్రమం క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కోరుతున్నారు. .

**మున్సిపల్ కమీషనర్ వివరణ**

పట్టణ పకృతి పొనాల నిర్వహణలో నీటి సరఫరా సమస్య ఉన్నట్లు గుర్తించమన్నారు.ఇప్పటికే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించే చర్యలు చేపట్టామని తెలిపారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తమొక్కలను నాటే కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. దెబ్బతిన్న పెన్సిలింగ్ స్థానంలో కొత్త పెన్సిలింగ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన శాలివాహన నాయకులకు ఆత్మీయ సన్మానం

**మోత్కూరు, డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య):** ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో శాలివాహన సంఘం నాయకులు జిల్లాలో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులుగా (ప్రజాప్రతినిధులను ) శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నర్సింహ్మ ఫంక్షన్ హాల్ లో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండలు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, తుంగతుర్తి రాజకీయ విభాగం అధ్యక్షులు మారుపాక బిక్షపతి ఆధ్వర్యంలో శాలువాలతో కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహనులు రాజకీయంగా చాలా వెనుకబడి పోతున్నారని అన్నారు. ఇటీవల జరిగిన ఈ స్థానిక ఎన్నికల్లో వార్డు స్థాయి నుంచి ఉప సర్పంచ్ లు ఎన్నికై , సర్పంచులుగా , గెలుపొందడం అభినందనీయమన్నారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో శాలివాహనులు పోటీ చేసి గెలుపొందాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి మోత్కూరు మండలం పనకబండ ఉప సర్పంచ్ గా ఎన్నికైన రాధారపు మల్లేశం, దాచారం గ్రామం నుండి వార్డు సభ్యుల ఎన్నికైన మారూపాక నరేష్ లను సన్మానం పొందినట్లు మల్లేశం తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, మోత్కూరు మండల అధ్యక్షులు నరకుడుబిందెల శ్రీను, మండల నాయకులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# 30 న వైకుంఠ ఏకాదశి సందర్భంగా పుష్ప-దీపాలంకరణలతో శోభించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం

**ప్రత్యేక పూజలు, వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు**

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య):** వైకుంఠ ఏకాదశి హిందూ మతంలో విష్ణు భక్తులకు అత్యంత పవిత్రమైన పర్వదినంగా భావించబ డుతుంది.

ధనుర్మాసంలో వచ్చే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశిగా కూడా పిలుస్తారు. ఈ రోజున వైకుంఠ ద్వారం (ఉత్తర ద్వారం) తెరవబడుతుందని, ఆ ద్వారం గుండా స్వామివారి దర్శనం చేసుకుంటే పాప విమోచనం కలిగి మోక్షప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 30వ తేదీ మంగళవారం మైలార్దేవ్‌పల్లి డివిజన్‌లోని శ్రీ వెంకన్న గుట్టపై వెలసిన శ్రీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయాన్ని ప్రత్యేక పుష్పాలంకరణలు, దీపాలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు.

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, అలంకార సేవలు, మహా పూజలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ రోజున

ఉపవాస దీక్షలు ఆచరించి, స్వామివారి దర్శనం చేసుకోవడం ద్వారా భక్తులు దైవ కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర పర్వదినాన్ని విజయవంతం చేయాలని, శాంతి, సౌభాగ్యం, సద్గతులు కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# అపరిచిత కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

**గుండాల మండల ఎస్సై ఏం తేజం రెడ్డి**

**గుండాల, డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య):** సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో 8712660600 నెంబర్ నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ లిఫ్ట్ చేయవద్దని గుండాల



మండల ఎస్సై ఏం తేజం రెడ్డి.మండల ప్రజలను సూచించారు.శనివారం నాడు ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెంబర్ ద్వారా ఫోన్ చేసి వివిధ ఆఫర్లు, బ్యాంక్ సమాచారం, ఓటీపీలు, లింకులు పంపిస్తూ ప్రజల ఫోన్లను హ్యాక్ చేసే అవకాశం ఉందన్నారు..ఒకసారి కాల్ లిఫ్ట్ చేసిన, అనుమానాస్పద లింక్‌పై క్లిక్ చేసిన వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతాలపై సైబర్ నేరగాళ్లు దాడి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. .ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలు పెరుగుతున్నాయని తెలిపారు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లను పట్టించుకోకుండా వెంటనే బ్లాక్ చేయాలని, ఏలాంటి వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని కోరారు.పొరపాటున అనుమానాస్పద కాల్స్ సైబర్ మోసాల బారిన పడినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ సైబర్ క్రైమ్, హెల్ప్‌లైన్ 1930 కు సమాచారం ఇవ్వాలన్నారు. .ప్రజలు అప్రమత్తంగా ఉండి, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై తేజం రెడ్డి కోరారు.

# ఆత్మీయ మూర్తికి అశ్రునయనాల నివాళి

**గుండాల వార్తవేదిక సూర్య డిసెంబర్ శనివారం 27:** శ్రీ శే, బుర్ర గోపయ్య గౌడ్ 6వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు, ఈ సందర్భంగా వారు చేసిన కృషిని



తలుచుకొని కన్నీరు మున్నిరయ్యారు కుటుంబ సభ్యులు, వారు భౌతికంగా మన మధ్య లేకున్నప్పటికీ వారు చేసిన కృషి త్యాగం వారు చూపిన ప్రేమ ఆప్యాయతలు నిన్నటికీ మరవలేని గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఆశయ సాధనల కోసం నిరంతరం కృషి చేస్తామని వారు చూపించిన మార్గంలోనే నడుచుకుంటామని గ్రామం యొక్క సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కీర్తిశేషులు బుర్ర గోపయ్య గౌడ్ సుద్దాల గ్రామంలో ఉంటూ పలువురి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తూ ఎంతోమంది ప్రజలకు పెద్దదిక్కుగా ఉండి మేలు చేశారు ఈ సందర్భంగా వారు చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను సుఖాలకు వచ్చి సుద్దాల గ్రామానికి చెందిన గూడ వారి ఆడపడుచు ను రాజమల్లమ్మ గౌడ్ వివాహం చేసుకున్నారు వీరికి ముగ్గురు కుమారులు కుమార్తె జన్మించారు

గ్రామంలో నివసిస్తూ పలువురు రాజకీయ నాయ కులకు మిత్రులకు సలహాలు సూచనలు ఇస్తూ వారు అభివృద్ధికి పాటుపడేవారు గ్రామంలో అత్యంత ప్రభావిత వ్యక్తిగా ముద్రపడ్డ వ్యక్తిగా మరియు ఎటువంటి రాజకీయ జోలికి వెళ్లకుండా అందరికీ సమన్యాయం కలిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ జటిలమైన పంచాయతీలను కూడా చాలా చాకచక్యంగా వ్యవహరిస్తూ ఇరు వర్గాలకు న్యాయం చేకూర్చేవారు శాంతి ప్రేమ కరుణతో సమాజంలో ఆత్మీయతలు విరబూసే విధంగా కృషి చేశారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న మోత్కూరు విద్యార్థులు

**మోత్కూరు, డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య):** ఈనెల 27,28 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న సైన్స్ టాలెంట్ టెస్ట్ లో యాదాద్రి జిల్లాలో ప్రథమ స్థానంలో విద్యార్థులు నిలిచిన సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల నుంచి ఉదయ్, బృందావని, లలిత రోజా, ఎయిత్ అడ్డగూడూరు కేజీబీవీ,నుంచి ప్రిన్సి అశ్విని శృతి కీర్తన లతో మరో 8 మంది పాల్గొన్నారని జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు సూరోజు భాస్కరాచారి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి లు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సైన్స్ సంబరాలలో ఉపనయస పోటీలు వ్యాసరాజు పోటీలు చిత్రాల్లేఖన పోటీలు ఉంటాయన్నారు.









# ఆదివారం సోమాజిగూడ డివిజన్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం


**సికింద్రాబాద్ డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య)**

ఆదివారం సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడ లోని గణపతి కాంప్లెక్స్ నందు ఉదయం 07:00 గంటలకు స్వచ్ కార్యక్రమం అదేవిధంగా ఎస్బిహెచ్ కాలనీ, ఉషా ఎంక్లావ్ పలు ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. కావున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ రానున్నారు. కావున ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ కోరారు.

# సిసి రోడ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**- కొంతం దీపిక నరేష్**

**సికింద్రాబాద్ డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య):** సికింద్రాబాద్ నియోజకవర్గం వెస్ట్ మరేడ్పల్లిలో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్ పనులను శనివారం మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ , జిహెచ్ఎంసి ఎఈ చంద్రశేఖర్, HMWSSB ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్థాని కులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదని



పేర్కొన్నారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో ఉన్న సివరేజ్ పైప్ లైన్, మ్యాన్ హోల్ సమస్యల పై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**


**భూదాన్ పోచంపల్లి డిసెంబర్ 27 (వార్త వేదిక సూర్య):** భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ లో మొదటి సంవత్సరం విద్యార్థులను ఆహ్వానిస్తూ సీనియర్ విద్యార్థులు నిర్వహించిన 'ఫ్రెషర్స్ డే' వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. విద్యార్థులు కేవలం




చదువుకే పరిమితం కాకుండా, సామాజిక స్పృహ కలిగి ఉండాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపుని చ్చారు. విజ్ఞాన్స్ అందించే నాణ్యమైన విద్యను, నైపుణ్యాలను అందిపుచ్చుకుని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకు న్నాయి. ఆటపాటలు, సంగీత వాయిద్యాలతో వర్సిటీ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. ఫ్రెషర్స్ డే వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా కొండాపురం సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి

**ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్‌కి, తోటి సర్పంచ్‌లు కృతజ్ఞతలు**

మోటకొండూరు/వార్త వేధిక సూర్య:
మోటకొండూరు మండలంలోని కొండాపూర్ సర్పంచ్ కొప్పుల వెంకటరెడ్డిని మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ఏకగ్రీవంగా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎంపిక చేసినందున తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని, మండల సర్పంచ్ లకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మేకలు,గొర్రెలు నట్టాల బారిన పడకుండా కాపరులు జాగ్రత్త వహించాలి

**కాటేపల్లి సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్**

**గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమం - మందుల పంపిణీ**

మోటకొండూరు/వార్త వేధిక సూర్య : మేకలు ,గొర్రెలు నట్టల బారిన పడకుండా వాటి కాపరులు జాగ్రతలు తీసుకోవాలని కాటేపల్లి సర్పంచ్ పచ్చిమట్ల జయయ్య మదార్ గౌడ్ అన్నారు. మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో పశువైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నట్టల నివారణ కార్యక్రమంలో వారు పాల్గొని మేకల,గొర్రెల కాపరులు మందులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



గొర్రెలు,మేకలు నట్టల బారిన పడకుండా పశువైద్యాధికారి సూచనలతో ఎప్పటికప్పుడు వాటిని జాగ్రతగా చూసుకోవాలని సూచించారు.అవసరం అయితే మందులు వాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మహేందర్ యాదవ్, ఎల్ ఎస్ ఏ అనిత,గొర్రెల కాపరులు సంఘం అధ్యక్షులు బండి పరమేష్, కానిగంటి వెంకటేష్, కానుగంటి గంగయ్య,మంత్రి అంజయ్య, ఇస్తారీ, రామచంద్రు,శ్రీశైలం,అచ్చయ్య, సాయిలు, నాగరాజు,బాలరాజు, మంత్రి జోగులు,పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అరూరు సర్పంచ్,ఉప సర్పంచ్‌కి సన్మానం

వలిగొండ: డిసెంబర్ 27(వార్తా వేదిక సూర్య): వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సుక్క ముత్యాలు, ఉప సర్పంచ్ సత్యం లను శనివారం



మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుంకి అజిత్, రచ్చ రాజేష్, రచ్చ నరేష్, కొప్పుల బాలరాజు, పిట్టల సుధాకర్, చిలకమర్రి శ్రీనివాస్, కొప్పుల మధు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్ -పుట్టపాక రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

**- మాజీ జడ్పీటీసి కర్నాటి వెంకటేశం**

గట్టుప్పల.డిసెంబర్27.వార్త వేదిక సూర్య:
గట్టుప్పల నుంచి పుట్టపాక గ్రామం వరకు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని జడ్పిటిసి మాజీ సభ్యుడు కర్నాటి వెంకటేశం పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సంవత్సరాల క్రితం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో కోటి ముప్పై తొమ్మిది లక్షల రూపాయలు(1.39కోట్లు) పంచాయతీరాజ్ నిధుల నుంచి మంజూరయ్యాయి. గట్టుప్పల్ నుంచి పుట్టపాక, తెరట్పల్లి నుంచి నామపురం, కొండాపురం నుంచి కొంపెల్లి రోడ్లకు ఒకే ప్యాకేజీలో శశాంక్ కు కాంట్రాక్టు ఇచ్చారు. కానీ గట్టుపల్ – పుట్టపాక రోడ్డును పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ



రోడ్డును ఆర్‌అండ్ బీకి మార్చే ప్రయత్నం చేస్తున్నారని గత కొన్ని నెలలుగా ఊహాగానాలు వస్తున్నాయే తప్ప మార్చే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. స్థానిక నాయకులు చొరవ తీసుకొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నార్త్ ఇండియాలో మహిళలపై,చర్చ్ లపై దాడులను ఖండించిన పాస్టర్స్

నల్లగొండ , డిసెంబర్ 27 (వార్తా వేదిక సూర్య )
సూర్యాపేట పట్టణ కేంద్రం లోని నల్లాల బావి సెంటర్ ఏపూర్ బస్టాండ్ వద్ద సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్ ఆధ్వర్యంలో తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు 1)సమానత్వపు హక్కు 2)స్వాతంత్రపు హక్కు 3)మతస్వాతంత్రపు హక్కు లను కాల రాస్తున్న మతోన్మాదులు మత స్వాతంత్ర్యపు హక్కు భారతదేశంలోని ప్రతి పౌరుడికి తమకు నచ్చిన మతాన్ని స్వీకరించడానికి,ఆచరించడానికి, ప్రచారం చేసుకోవడానికి ఉన్న స్వేచ్ఛ ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 25–28 ద్వారా లభించే ప్రాథమిక హక్కు, దీనిలో మత స్వేచ్ఛ, మత సంస్థల నిర్వహణ, మతపరమైన పన్నులు, విద్యా సంస్థలలో మత బోధనపై పరిమితులు ఉంటాయి, అయితే ఇది ప్రజా శాంతి, ఆరోగ్యం, నైతికత వంటి అంశాలకు లోబడి ఉంటుంది. ఆర్టికల్ 25 ప్రతి వ్యక్తికి తమ మనస్సాక్షికి అనుగుణంగా ఏదైనా మతాన్ని స్వీకరించే, ఆచరించే, ప్రచారం చేసుకునే స్వేచ్ఛ ఉంటుంది, అయితే ఇది ప్రజా క్రమం, నైతికత,ఆరోగ్యం, మరియు రాజ్యాంగంలోని ఇతర నిబంధనలకు లోబడి ఉంటుంది.ఆర్టికల్ 26 మతపరమైన వ్యవహారాలను నిర్వహించుకునే స్వేచ్ఛను మత సమూహాలకు ఇస్తుంది, అంటే తమ మత సంస్థలను స్థాపించుకోవడం,నిర్వహించుకోవడం, మరియు ఆస్తులను కలిగి ఉండటం వంటివి ఆర్టికల్ 27 ఏ మత ప్రచారానికి కూడా పన్నులు విధించకూడదని నిర్దేశిస్తుంది అంటే, ప్రభుత్వం ఏ ఒక్క మతాన్ని ప్రోత్సహించడానికి పన్నులు వసూలు చేయకూడదు.ప్రభుత్వ నిధులతో నడిచే విద్యా సంస్థల్లో మత బోధనను నిషేధిస్తుంది, మరియు ప్రభుత్వ ఆర్థిక సహాయం



పొందే విద్యా సంస్థల్లో మత ప్రార్థనలలో పాల్గొనమని ఎవరినీ బలవంతం చేయకూడదని పేర్కొంటుందనీ భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా నిలబెట్టడం ఈ హక్కుల ముఖ్య ఉద్దేశ్యం,అన్ని మతాలను సమానంగా గౌరవించడం దీని లక్ష్యం మని ఇది వ్యక్తిగత స్వేచ్ఛను, మతపరమైన వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తుందనీ, పౌరులందరూ భయం లేకుండా తమ విశ్వాసాలను పాటించడానికి వీలు కల్పిస్తుందనీ. రాజ్యాంగంను తుంగలో తొక్కి గత 10 సంవత్సరాలుగా క్రైస్తవుల పై ప్రతిరోజు ఇలాగే ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతున్నాయనీ.మరి వీటిని మీడియా గానీ రాజకీయ నాయకులు గానీ సమాజ సేవకులు గానీ ఎవరూ ఖండించడం లేదని,ఈదేశంలో యువత పెరిగిపోతున్నరు ఉద్యోగాలు లేవు,మతం పేరుతో ఇలా దారిమళ్లించారు, క్రిష్టియన్ శాంతిమార్గంలోఉంటారనీ, మతం పేరుతో ఒక పార్టీ కొన్ని సంస్థలను దేశం మీద వదిలేసింది ఒకరు దోచుకుంటున్నారు,ఇంకొకరు మతం పేరుతో గొడవలు చేస్తున్నారు నార్త్ ఇండియాలో మహిళలపై,చర్చ్ లపై,పలు చోట్ల ఎక్కువ దాడులు పట్టించుకోని ప్రభుత్వలు సోద్యం చూస్తూ మాట్లాడని అన్నీ పార్టీలు, రాజకీయనాకులు,ప్రజా సంఘాలు,మేధావులు,మీడియా వారు మనం భారత దేశాన్ని ఇప్పుడు రక్షించకపోతే అభివృద్ధి శూన్యం అవుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్చ్ బిషప్ యం. పి. హెచ్. హెచ్ మోజెస్, సూర్యాపేట నియోజకవర్గ గౌరవ సలహాదారులు రెవ బొక్క ఏలీయా రాజు,పాస్టర్ వరికుప్పల మత్తయి, రెవ. పంది మార్కు,పాస్టర్ బానోత్ సుధాకర్, పాస్టర్ రెడ్డిపల్లి ప్రేమ్ సాగర్, పుల్లూరు బోయాజ్, పాస్టర్ ధరవత్ మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని వినతి

నల్లగొండ , డిసెంబర్ 27 (వార్తా వేదిక సూర్య):
సూర్యాపేట జిల్లాలో ఉన్న హైదరాబాద్ విజయవాడ వెళ్లే జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న మునగాల మండలం ముకుందాపురం, చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం గ్రామాలకు వెళ్లే రోడ్ల వద్ద వెంటనే అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టేలా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేసినట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు. శనివారం మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెంలో ఏర్పాటు చేసిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికలాంగుల హక్కుల కోసమే కాకుండా సమాజంలో సామాజిక సమస్యల పైన పోరాటానికి సిద్ధం కావలసిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యంగా హైదరాబాదు నుంచి విజయవాడ వెళ్లే జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై పలు ప్రాంతాల్లో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం సర్వీస్ రోడ్ల లేక అనేకమంది అమాయక ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడి రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ తీరును మార్చుకొని జాతీయ రహదారులపై ప్రజల ప్రాణాలు



కాపాడేలా అవసరమైన చోట అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలో ఉన్న జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇంటిని ముట్టడిస్తామని తెలిపారు ఈ సమావేశంలో సంఘం మునగాల



మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ సంఘం సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్ స్పెషల్ బిఈడి అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్ విద్యార్థి సంఘం నాయకుడు రాగుల గోవర్ధన్ అనంత వెంకటేష్ నూక హరికృష్ణ గుండె నాగభూషణం విద్యార్థి సంఘం నాయకుడు కొర్ర రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు ఇవ్వాలి

**ఎన్నికల హామీ పెన్షన్లు పెంచాలి**

**29న మున్సిపాలిటీ ముందు ధర్నా**

**దండంపల్లి సత్తయ్య సిపిఎం పట్టణ కార్యదర్శి**

ల్లగొండ , డిసెంబర్ 27 (వార్తా వేదిక సూర్య):
కొత్త పెన్షన్లు ఇవ్వాలని కాంగ్రెస్ ఎన్నికల హామీ పెన్షన్లు పెంచాలని డిసెంబర్ 29 మున్సిపల్ కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాలో వికలాంగులు ,వితంతువు, ఒంటరి మహిళలు, కల్లుగీత చేనేత వృత్తిదారులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేముందు 6 గ్యారంటీలలో చేయూత పెన్షన్లు రూ. 2000 నుండి 4 వేలకు,రు 4000 నుండి 6000 కు పెంచుతామని ప్రకటించి



అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం 700 రోజులు దాటిన అతి గతి లేదు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 57 సంవత్సరాలకు వృద్ధాప్య పెన్షన్ అమలు చేస్తామని ప్రకటించినది. అప్పుడు రెండు సంవత్సరాలు కొత్తగా ఒక పెన్షన్ ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కొత్త పెన్షన్లు ఇవ్వకపోవడంతో అన్ని రకాల చేయూత పెన్షన్లకు దరఖాస్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు పెన్షన్ పొందుతున్నవారు పోస్ట్ ఆఫీస్ దగ్గర ఎలాంటి సౌకర్యాలు లేక ఎండా వాన చలికి పడుతున్న అవస్థలు పట్టించుకునే వారే కరువయ్యారు. గత నాలుగు సంవత్సరాలుగా పెన్షన్ కోసం దరఖాస్తు పెట్టుకున్నవారు, ప్రస్తుతం కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు పెట్టుకున్న అర్హత కలిగిన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల్లో ప్రకటించిన విధంగా పెన్షన్లు రూపాయలు రెండు వేల నుండి 4 వేలకు రూపాయలు 4000 నుండి 6000కు పెంచి అమలు చేయాలని, పెన్షన్ ఇచ్చే కేంద్రాల వద్ద టెంట్లు, కుర్చీలు, మంచినీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ,డిసెంబర్ 29 సోమవారం ఉదయం 10 గంటలకు నల్గొండ మున్సిపాలిటీ కార్యాలయం ముందు జరుగు ధర్నా లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## పోరండ్ల గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా అభివృద్ధి చేస్తా : సర్పంచ్

**సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన పోరండ్ల గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కిష్టయ్య**

మహేశ్వరం, డిసెంబర్ 27, వార్త వేదిక సూర్య
మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని పోరండ్ల గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కిష్టయ్య అన్నారు. పోరండ్ల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామ సర్పంచ్ జయమ్మ కిష్టయ్య అన్నారు. పోరండ్ల గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు నా పైన నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తారని సర్పంచ్ అన్నారు. గ్రామంలో డ్రైనేజ్, వాటర్, విద్యుత్, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు అనేక సమస్యలను పరిష్కారం కోసం



నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ ఒక్కొక్క సమస్యలను తీరుస్తూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని పోరండ్ల గ్రామ పంచాయితీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు.
గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలను పరిష్కారం చేస్తానని గ్రామ సర్పంచ్ జయమ్మ కిష్టయ్య అన్నారు.

## నల్గొండ జిల్లాలో జీవో 252 సవరణ పై జర్నలిస్టుల ధర్నా..

నల్లగొండ , డిసెంబర్ 27 (వార్తా వేదిక సూర్య):
“నల్గొండ జిల్లాలో జర్నలిస్టులు రోడ్డెక్కారు. జి ఓ 252 సవరణకు డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట టి యు డబ్ల్యూ జె జర్నలిస్టు ఐక్య సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ..ప్రస్తుత జీవోలో ఉన్న అస్పష్టమైన నిబంధనలు జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ‘మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు’ అంటూ రెండు కార్డుల విధానంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. శాటిలైట్, కేబుల్ టీవీ ఛానళ్ల అక్రిడిటేషన్లలో జరుగుతున్న భారీ కోతలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నమని ఆరోపించారు. పార్ట్‌టైం, ఫ్రీలాన్స్, ఇండిపెండెంట్ జర్నలిస్టులకు జరుగుతున్న



అన్యాయాన్ని ఎత్తిచూపారు. చిన్న పత్రికలు, వెబ్‌సైట్లు,డిజిటల్ మీడియా జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. “నిరసన అనంతరం జర్నలిస్టు నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.
ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలిక ఆందోళనలకు దిగుతామని జర్నలిస్ట్ నాయకులు హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం కొనసా గుతుందని టి యు డబ్ల్యూ జె ఐక్య సంఘాల వేదిక స్పష్టం చేసింది. ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, డెస్క్, కేబుల్, ఇండిపెండెంట్ జర్నలిస్టులు ఐక్యంగా పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**